PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 17-02-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 167 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## తారిఖ్ రెహమాన్ ప్రమాణం.. ప్రధాని మోదీకి బంగ్లాదేశ్ ఆహ్వానం!

- ప్రమాణస్వీకారం: బంగ్లాదేశ్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీఎన్‌పీ (బీఫీూ) ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ కొత్త ప్రధానిగా ఫిబ్రవరి 17న బాధ్యతలు చేపట్టనున్నారు.
- వేదిక: బంగ్లాదేశ్ పార్లమెంటు హౌస్‌లోని సదరన్ ప్లాజాలో ఈ కార్యక్రమం జరగనుంది.
- ప్రధాని మోదీకి ఆహ్వానం: ఈ వేడుకలో పాల్గొనాలని భారత ప్రధాని నరేంద్ర మోదీకి బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఆహ్వానం పంపింది.
- ఇతర దేశాలు: భారత్‌తో పాటు చైనా, పాకిస్థాన్, సౌదీ అరేబియా, తుర్కియే సహా మొత్తం 13 దేశాలను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు.



బంగ్లాదేశ్ ఎన్నికల్లో విజయం సాధించిన బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ (బీఎన్‌పీ) ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ కొత్త ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 17న ఈ కార్యక్రమం జరగనున్నట్లు తెలుస్తోంది. ఇందులో పాల్గొనాలని భారత ప్రధాని మోదీకి ఆహ్వానం అందినట్లు సమాచారం. ఈ మేరకు అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియాలో కథనాలు వస్తున్నాయి. 2లో..

# మేం పాలకులం కాదు.. సేవకులం: సీఎం రేవంత్

- సేవకులమే: ప్రజలకు సేవ చేయడానికే తమకు అవకాశం లభించిందని, తాము పాలకులు కాదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.
- తండాల అభివృద్ధి: రాష్ట్రంలోని అన్ని తండాలకు బీటీ రోడ్లు వేయాలని, ప్రతి తండాలో పాఠశాల భవనాలు నిర్మించాలని అధికారులను ఆదేశించారు.
- సోలార్ పవర్: తండాలకు సోలార్ ప్లాంట్ల ద్వారా విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిపారు.
- సామాజిక ప్రాతినిధ్యం: జనాభాలో ఎస్సీలు 17 శాతం ఉంటే, తమ ప్రభుత్వంలో వారికి 30 శాతం ప్రాతినిధ్యం కల్పించామని పేర్కొన్నారు.



## చిరు వ్యాపారి వలీని త్వరలో కలుస్తా: మంత్రి లోకేశ్



అమరావతి: కర్నూలుకు చెందిన వలీ అనే చిరు వ్యాపారిని త్వరలో కలుస్తానని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "వలీ చేసిన కోవా బన్ రుచి చూసేందుకు ఆసక్తితో ఉన్నా. ఆయనపై కొందరు ఆరోపణలు చేయడం కలచివేసింది. ఐక్యతను దెబ్బతీసే ప్రవర్తనకు సమాజంలో స్థానం లేదు. వలీకి అండగా ఉంటాం." అని లోకేశ్ పేర్కొన్నారు.



## కాంగ్రెస్ అరాచకాలకు పాల్పడుతోంది: కేటీఆర్

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలో 34 చోట్ల హంగ్ పరిస్థితి ఉందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఆయా చోట్ల కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని ఆరోపించారు. "కాంగ్రెస్ నేతలు మా కార్పొరేటర్లను పోలీసుల ద్వారా ప్రలోభపెడుతున్నారు. ఎక్స్‌అఫీషియో ఓటుపై ఇంకా స్పష్టత రాలేదు. సింగరేణిలో కాంగ్రెస్, భాజపా భాగస్వాములై దోచుకుంటున్నాయి. సింగరేణిలో దోపిడీని నిరోధించేందుకు సీపీఐతో కలిసి ఉంటామని ఇప్పటికే చెప్పాం. కొత్తగూడెంలో సీపీఐపై ఏం ఒత్తిడి పనిచేసిందో తెలియదు" అని కేటీఆర్ అన్నారు.

## హరహర మహాదేవ.. శ్రీశైలంలో భారీగా భక్తుల రద్దీ



శ్రీశైలం: మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం తెల్లవారుజామున 2 గంటల నుంచే దర్శనాలకు అనుమతించారు.

## జనసేన భావజాలాన్ని అర్థం చేసుకుని పనిచేయాలి: పవన్‌కల్యాణ్

- ఉద్యమి: పార్టీ సిద్ధాంతాలను అర్థం చేసుకుని పనిచేసేవారు.
- సాధక్: పార్టీకి బలాన్నిస్తూ, నవతరంలో ప్రేరణ కలిగించేవారు.
- ప్రదాత: ఆర్థిక, సాంకేతిక, మేధోపరమైన సాయం అందించేవారు.



మంగళగిరి: పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ఆశయాలను ముందుకు తీసుకెళ్లేవారు తమకు ముఖ్యమని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దీనికోసం పవన్ రూ.2కోట్ల విరాళం అందించి తొలి సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "జనసేన భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని.. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి. అలా ముందుకు వచ్చి సభ్యత్వం తీసుకునేవారిని 'ఉద్యమి'గా పిలుస్తాం. పార్టీ పోరాటానికి మరింత బలాన్ని అందించి, నవతరంలో ప్రేరణ కలిగించేవారిని 'సాధక్'గా.. ప్రజా, రాజకీయ పోరాటానికి పరోక్షంగా తమవంతు సమయాన్ని, 2లో..

## 'వికసిత్ భారత్' నిర్మాణానికి ఏపీ బడ్జెట్ పునాది: పీవీఎన్ మాధవ్

అమరావతి: ఏపీ బడ్జెట్ ప్రగతిశీల బడ్జెట్ అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులతో ఆయన ఆడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. భవిష్యత్ కార్యాచరణపై అధికార ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లను సమ్మిళితం చేస్తూ ప్రజలకు వివరించాలని సూచించారు.

"శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్.. రాష్ట్రాభివృద్ధికి ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్. సంపద సృష్టి, అభివృద్ధి, సంక్షేమం ఆధారంగా బడ్జెట్ రూపొందించారు. రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించడం సాహసోపేతమైన చర్య. రెవెన్యూ లోటును 1.86 శాతానికి పరిమితం చేయడం ఆర్థిక క్రమశిక్షణకు నిదర్శనం. 'వికసిత్ ఏపీ' ద్వారా 'వికసిత్ భారత్' నిర్మాణానికి ఈ బడ్జెట్ పునాది వేస్తోంది" అని మాధవ్ అన్నారు.



## 'కోవా బన్' వలీకి అండగా నిలిచిన నాగబాబు



అమరావతి: కుటుంబాన్ని పోషించేందుకు కోవా బన్ అమ్ముకుంటున్న సాధారణ పౌరుడు వలీని కొందరు పనిగట్టుకొని భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని శాసనమండలి సభ్యుడు, జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు అన్నారు. కొందరి అత్యుత్సాహం వల్ల ఇవాళ ఓ కుటుంబం పస్తులుండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. చిరు వ్యాపారులు మన దేశంలో కోట్ల మంది ఉన్నారని, చేతనైతే వాళ్లకు చేయూతనివ్వాలి తప్ప.. ఆరోపణలతో కడుపు కొట్టడం సరికాదన్నారు. న్యాయబద్ధంగా, నాణ్యమైన చిరుతిండి పదార్థాలు విక్రయించే చిరు వ్యాపారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. 2లో..

# తెలంగాణ పుర సమరం..

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. మొత్తం 116 మున్సిపాలిటీల్లో 66 స్థానాలను కైవసం చేసుకుని ఏకపక్ష విజయం సాధించింది. భారాస 13 చోట్ల గెలవగా.. 38 పురపాలికల్లో హంగ్ ఏర్పడింది. 7 కార్పొరేషన్లలో 4 కాంగ్రెస్‌కు, 2 భాజపాకు దక్కాయి. ఎన్నికల ఫలితాల అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్‌లో మేయర్ పీఠంపై కాంగ్రెస్, సీపీఐ ఒక అవగాహనకు వచ్చాయి.

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీలకు వచ్చిన వార్డుల వివరాలు: కాంగ్రెస్: 1,347 వార్డులు, భారాస: 716 వార్డులు, భాజపా: 261 వార్డులు, ఎంఐఎం, వామపక్షాలు, స్వతంత్రులు, ఇతరులు: 257 వార్డులు

వివిధ పార్టీలు గెలుచుకున్న డివిజన్ల వివరాలు (414 డివిజన్లు): కాంగ్రెస్: 191 డివిజన్లు, భాజపా: 77 డివిజన్లు, భారాస: 63 డివిజన్లు, ఇతరులు 83 డివిజన్లు

**ఫలితాలపై ఎవరేమన్నారు?**

మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షల మంది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని, పార్టీపై వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని అన్నారు. 2లో..

## కీలక పాయింట్లు



## కరీంనగర్ కార్పొరేషన్‌ను దక్కించుకుంటాం: మంత్రి పొన్నం



వేములవాడ: కరీంనగర్ మేయర్ పీఠంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కార్పొరేషన్‌ను దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. వేములవాడలో మీడియాతో ఆయన మాట్లాడారు. "నిజామాబాద్‌లో మేయర్ పోటీ నుంచి తప్పుకొంటున్నట్లు భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ చెప్పారు. పూర్తి మెజార్టీ లేకపోవడంతోనే ఆ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. కరీంనగర్‌లో మెజార్టీ లేకున్నా మేయర్ పీఠం దక్కించుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎలా చెబుతారుకార్పొరేషన్లలో ప్రజాస్వామ్యబద్ధంగా మేయర్‌ను ఎన్నుకుంటారు. 2లో..

# పదవ తరగతి విద్యార్థులు పది సూత్రాలు ప్రముఖ చేతి రాత నిపుణులు ఎజాస్ అహ్మద్ గారిచే ప్రత్యేక ప్రణాళిక

మేకార్తి దినపత్రిక సిద్ధిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి తాళ్ల రవీందర్ రెడ్డి ఫిబ్రవరి 16

**ప్లాన్**

పదవ తరగతి పరీక్షలు సరిగ్గా నెల రోజులు ఉన్నాయి.. విద్యార్థులు చక్కటి ప్లాన్ వేసుకొని పాఠాల వారీగా అన్ని విషయాలు శ్రద్ధగా చదవాలి ఫేస్ట్ పేపర్, సెకండ్ పేపర్లలో కనీసం గెస్ పేపర్లు తయారు చేసుకొని సమాధానాలు రాయాలి. కొశ్చన్ బ్యాంక్లోని చిన్న ప్రశ్నలు, పెద్ద ప్రశ్నలు, ఖాళీలు, మల్టిపుల్ ప్రశ్నలు ప్రణాళిక ప్రకారంగా చదవాలి. ప్రతినిత్యం ఆరు సబ్జెక్టులు తప్పనిసరి చదవాలి. యూనిట్ టెస్టు త్రైమాసిక, అర్ధవార్షిక, ప్రీ- ఫైనల్ పరీక్షల్లో సమాధాన పత్రాలను పరిశీలించి చేసిన తప్పులను సరిదిద్దుకోవాలి. ఉదయం నాలుగున్నర నుంచి రాత్రి 10 గంటల వరకు సమయసారిణి తయారు చేసుకోవాలి. ఒక హార్డ్ సబ్జెక్ట్ తర్వాత ఒక ఈజీ సబ్జెక్ట్ రెండేసి గంటలు చదవాలి. ఇతరులతో కొశ్చన్ పేపర్ తయారు చేసిన సమాధానాలు రాసి చూసుకోవాలి.

**తిండి**

చిరు తిండ్లు మానుకోవాలి. మసాలాతో కూడిన పదార్థాలను తగ్గించాలి. మటన్, చికెన్, తినేవారు మధ్యాహ్నం పూట తక్కువ మోతాదులో స్వీకరించారు. తేలికపాటి ఆహారం ఇడ్లీ, ఉప్మా, ఉదయం, మధ్యాహ్నం వైట్ రైస్, ఆకుకూరలు, పప్పు, రసం, పెరుగు, రాత్రి మజ్జిగ అన్నం, రసం కొద్దిగ తక్కువ మోతాదులో తినాలి. ఎక్కువ తింటే నిద్రవచ్చే అవకాశం ఉంటుంది. పండ్లు, జూస్ (పండ్లరసం) ఎక్కువ సేవించాలి. రోజు కోసారి కొబ్బరి బోండాం తాగాలి, కోడిగుడ్డు, చేపలు, చేపతలకాయ, పెద్ద ఉసిరికాయలు, ఎండు ద్రాక్షలు తీసుకుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. సరస్వతి ఆకు నమిచినా కూడా, ఎక్కువ లాభం జరుగుతుంది. కాజు, బాదాం, నానబెట్టిన శనిగెలు, పిస్తా పలుకులు ఆరోగ్యానికి మంచివి. నూనెతో గోలించిన వస్తువులు, ఎక్కువ రోజు ఉంచిన వస్తువులు పుట్పాతీలపై లభించే వస్తువులు సేవించరాదు.

**నిద్రః**

ప్రతి విద్యార్థికి ఆరు గంటల నిద్ర తప్పనిసరి, కొంత మంది విద్యార్థులు పరీక్షల సమయంలో రాత్రంతా చదివి తమ ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటారు. రాత్రికి మేల్కొని ఉంటే దాని ప్రభావం పరీక్షపై పడి సరిగ్గా రాయలేకపోతారు. అందుకే సరియైన సమయానికి పడుకొని సరియైన సమయానికి లేచే అలవాటు మొదటి నుంచే చేసుకోవాలి. కొంత మందికి రాత్రి చదివితే బాగా అబ్బుతుంది. కొంత మందికి ఉదయం చదివితే బాగా జ్ఞాపకం ఉంటుందంటారు. వారి వారి ఇష్టప్రకారం చదువవచ్చు. ఉదయం బ్రహ్మముహూర్తంలో చదవడం మంచిది.

**ఆరోగ్యం :**

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. పదవ తరగతి విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పరీక్షలు రాసే సమయంలో ఎండాకాలం ప్రారంభమవుతుంది. వడదెబ్బ తాకకుండా జాగ్రత్తపడాలి. వడదెబ్బ నివారణ మందులు వేసుకోవాలి. పానీయాలు ఎక్కువ తీసుకోవాలి. ఫ్రిజ్ ఐటమ్లు, ఐస్ ఎక్కువ కల్పిన వస్తువులు కొంత మందికి పడవు. వాటి జోలికి పోవద్దు. అమ్మాయిలు కడుపునొప్పి, నెత్తినొప్పి, నీరసం కాళ్ళు చేతులు గుంజడం, నిద్రలేమి వంటి వాటికి డాక్టరును సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి, పరీక్ష నుంచి వచ్చేటప్పుడు ఎండతీవ్రత ఎక్కువ ఉంటుంది. కాబట్టి తలపై టోపి, అమ్మాయిలైతే ఓణి వేసుకొని, గొడుగు పట్టుకొని రావచ్చు. నీళ్ళు ఎక్కువ సేవించడం వలన శరీర ఉష్ణోగ్రత సమతూల్యంగా ఉంటుంది.

**వస్తువుల సేకరణ!**

విద్యార్థులు హాల్ టికెట్ మొదలుకొని పెన్సిల్, రబ్బర్ వరకు సేకరించి పెట్టుకోవాలి. మంచి పెన్నులు, స్కెచ్పెన్నులు, స్కేల్, పెన్సిల్, రబ్బర్ షార్నర్, ప్యాడ్, కంపాక్స్ ?బక్స్ ఫ్లోరోసెంటిన్, వాటర్బాటిల్ ఇవన్ని వస్తువులు ఒకే ప్రదేశంలో పెట్టుకోవాలి. పిల్లలు ఉన్న ఇంట్లో వారికి అందకుండా ఉండేటట్లు పైన పెట్టాలి. పరీక్షకు వెళ్ళే సమయంలో ఏ వస్తువులేకున్న టెన్షన్కు గురయ్యే అవకాశం ఉంటుంది. ఎవరి వస్తువులు వారే తీసుకెళ్ళాలి. పరీక్ష హాల్లో వేరేవారి దగ్గర అడగకూడదు.

**పరీక్షకు వెళ్ళేతీరు:**

ఇంటి నుంచి పరీక్షా సెంటర్ ఎంత దూరం ఉందో తెల్సుకొని సైకిల్పై వెళ్ళేవారు ఎంతసేపు పడుతుంది. బస్సుకెళ్తే పట్టే సమయం ఎంతా? బండిమీద ఎవరు దించుతారు. ఆటోలో వెళ్తే" డ్రైవర్ సరియైన సమయానికి వస్తాడా? లేదా? చూసుకోవాలి. సైకిల్ పంక్చర్ ఏమైనా అయ్యిందా రెండు గంటల ముందే చెక్ చేసుకోవాలి. ఎలాగైనా పరీక్ష హాలులోకి పదిహేను నిమిషాల ముందుగానే పంపిస్తారు. కాబట్టి సెంటర్కు కనీసం అర్థగంట ముందు చేరేలా చేసుకోవాలి. లఘుశంఖ, గురుశంఖ పూర్తి చేసుకొని వెళ్లాలి.

**పరీక్ష హాల్లో జనరల్ అంశాలు:**

హాల్ లోకి వెళ్లగానే రెండు నిమిషాలు ధ్యానం చేయాలి. గ్లాసెడు నీళ్ళు తాగి చుట్టు ప్రక్కలా ఎలాంటి కాగితాలు గాని, చిట్టీలు గాని లేకుండా చూసుకోవాలి. ఇనివిజిలేటర్కు నమస్కారం చేసి చిరునవ్వుతో పలకరించాలి. సమాధాన పత్రాలు ఇనివిజిలేటర్ సూచించిన విధంగా సబ్జెక్ తేది, సంతకం చేసి మార్జిన్లు గీసి పెట్టుకోవాలి. ఇతరులతో మాట్లాడకుండా పరీక్షరాసే విషయాన్ని నెమరు వేసుకోవాలి. ప్రశ్నపత్రం ఇవ్వగానే సరిగ్గా చదివి వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు అందంగా సమయం వృధా చేయకుండా రాయాలి. మార్జిన్లు గీయాలి. పేజీ నెంబర్లు వేయాలి. స్క్వాడ్ వస్తే భయపడవద్దు. రెండు గంటలలోనే మేన్పేపర్ పూర్తి చేసి అబ్జెక్టివ్ కోసం వేచిచూడాలి. ఒకటికి రెండు సార్లు అక్షర దోషాలు లేకుండా రాసిన జవాబులను



చూసుకోవాలి. అబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలలో ఖాళీ వదలరాదు. కొట్టి వేతలు రాకుండా చూడాలి. సమయం దగ్గర పడుతుందనే టెన్షన్కు గురికావద్దు.

**రాతః**

సంవత్సరకాలం చదివినదంతా రెండు గంటల్లో రాయాల్సి ఉంటుంది. కాబట్టి సంతగుంద్రంగా చదివినత. అక్షరదోషాలు అండకూడదు.. కొట్టివేతలు అసలే ఉండకూడదు. తెలుగులోని అన్ని అక్షరాలు సమానంగా రాయాలి. తెలకట్టు ఒకేలాగ గుడి, గుడి దీర్ఘాలు పెద్దగా చిన్నగా కాకుండా సరిపడే విధంగా రాయాలి." అక్షరాలు పెళ్లికూతురైతే వాటికి ఇచ్చే అచ్చులగుర్తులు ఆభరణాలు పెద్దగా కాకుండా, చిన్నగా కాకుండా ఇవ్వాలి. ఒత్తులు అక్షరానికి చిన్నవిగా ఉండాలి. ఆంగ్లంలో బీడీ. ఎపహెచ్, కె. ఎల్, టి అక్షరాలపై రెండు గీతల్లో ఎ, సి, ఇ, ఐ, ఎం, ఎన్, ఒ, ఆర్, ఎస్. యు. వి. డబ్ల్యూ, ఎక్స్ మధ్యలో జి, జె,పి, క్యూ, వై, జెడ్ అక్షరాలు కింది రెండు గీతల్లో కుడివైపు వాచినట్లు రాయాలి. క్యాపిటల్ లేటర్స్ అందంగా పెద్దగా రాయాలి. హెడ్డింగ్లకు అండర్లైన్ చేయాలి. పదానికి పదానికి మధ్య పేరా గ్రాఫ్ల మధ్య సమానమైన స్థలం వదలాలి. ఫుల్ స్టాప్లు, కామాలు తప్పనిసరి పెట్టాలి. ఒక పేజీలో పదహారు లైన్లు రాయాలి. ఫుల్ స్టాప్ తర్వాత మొదటి అక్షరం క్యాపిటల్ లేటర్ రాయాలి. హిందీ ఐతే అన్ని నిలువు గీతలు సమానంగా రాయాలి. శిరోరేఖ సమానంగా పదానికి అటు ఇటు కాస్తా వచ్చేలాగా రాయాలి. ఏకిమాత్ర, ఐకిమాత్ర, ఇకిమాత్ర, ఈకిమాత్ర సమానంగా గుడిసె మాదిరిగా ఇవ్వాలి. నానబెట్టిన శనిగెల మాదిరిగా హిందీ అక్షరాలు ఉండాలి. పేపర్ దిద్దేవాళ్ళ మనసుదోచే విధంగా రాత ఉండాలి. లెక్కల్లో అంకెలు సమానంగా వేయాలి. గణిత గుర్తులు అందంగా రాయాలి. సోషల్లో మ్యాప్ పైంటింగ్ అక్షరాలు అందంగా రాయాలి. సైన్స్ పటాలు ఆకర్షణీయంగా దించి భాగాలు ఓపక్క బాణం గుర్తులు గీసి రాయాలి.

**పేపర్ కట్టడం :**

రాసిన పత్రాలను పేజినెంబర్లు వేసుకుంటు ఆడర్ ప్రకారంగా పెట్టుకోవాలి. మంచిదారం తీసుకొని ఆబ్జెక్టివ్ పేపర్ చివర పెట్టి అన్ని సమానంగా జమాయించి ఎడమవైపు మూల ఫోల్డ్ చేసి మధ్యలో చింపి దారం పెట్టాలి. ఫోల్డింగ్ సరిచేస్తే దారం బయటకొస్తుంది. అప్పుడు సరిగ్గా ముళ్ళు వేసి కట్టాలి. రెండు పేజీలో ఒకే సమాధానం రాస్తే ఉల్టాపట్టా కట్టరాదు. ఆన్సర్లింక్ సరిగ్గా చూసుకోవాలి. చివరి నిమిషాల్లో టెన్షన్కు గురై సరిగ్గా కట్టకుండా విద్యార్థులు మార్కులు పోగొట్టుకుంటారు. అలా చేయకూడదు. పేపర్ కట్టడంలో కూడా జాగ్రత్త వహించాలి.

**పరీక్ష తర్వాత చర్చ:**

పరీక్ష అయిపోయిన తర్వాత హాల్ బయటకొచ్చి ఆన్సర్లు ఇతర విద్యార్థులతో అడిగి తెలుసుకుంటుంటారు. తప్పుపోయిన జవాబు గురించి బెంగటిల్లుతూ, దాని ప్రభావం తెల్లారి పేపర్పై పడే విధంగా బాధపడ్తూ ఉంటారు. అలా చేయకూడదు. బాధపడికూడా ఏమి చేయలేం. మరుసటి రోజు పేపర్లో ఎక్కువ మార్కులు తెచ్చుకునే ప్రయత్నం చేయాలి. కానీ, బాధపడకుండా అదే ఆలోచించుకుంటు ఉండరాదు. అందుకే పరీక్ష తర్వాత చర్చ అవసరం లేదు. అలా ఈ పది పాయింట్లపై దృష్టి సారించి పదవ తరగతి విద్యార్థులు అధిక గుణములు పొందాలని నా ఆకాంక్ష అభినందనలతో…ఎజాస్ అహ్మద్

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




పెళ్లిరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మొక్కలు నాటిన బుర్ర సోము శోభా మరియు ఏనుగుల లక్ష్మణ్ వాణి .

మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం తడగొండ గ్రామంలో తమ పెళ్లిరోజు పురస్కరించుకొని మున్నూరుకపు సంఘం ఆవరణలో వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ ప్రేమికుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ ఎంతో ప్రతిష్ఠమంగా చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని మొక్కలు నాటడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇలానే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భావితరాలకు బహుమతిగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సింగరి రమేష్,మరియు వర్డ్ సభ్యులు బుర్ర రాజు, ఐలాపురం వెంకటరమణ,చిందం తిరుపతి,చేపూరి మహిపాల్, బొడ్డు రమేష్, కట్ట లింగయ్య, ముదం కమలాకర్, బుర్ర కనకయ్య మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చౌదారం, గుండారం గుట్టల ప్రాంతంలో పులి సంచారం

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

మేకార్తి దినపత్రిక అది పెరిగిపోయింది ఫిబ్రవరి 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చిన్నకోడూరు మండలం చౌదారం మరియు గుండారం గుట్టల పరిసర ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో, సిద్దిపేట రూరల్ సి.ఐ. శ్రీను, చిన్నకోడూరు ఎస్.ఐ. చంద్రమోహన్ గారితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు అటవీ శాఖ అధికారులు మరియు పూణే నుండి వచ్చిన ప్రత్యేక రెస్క్యూ టీమ్ సభ్యులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులను సమీక్షించారు. పులి కదలికల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా చౌదారం మరియు గుండారం వైపు నుండి అటవీ ప్రాంతంలోకి వెళ్లే రెండు ప్రధాన మార్గాలను మూసివేయడమైనది. సామాన్య ప్రజలు, గొర్రెల కాపరులు అడవిలోకి వెళ్లకూడదని సి ఐ శ్రీను తెలియజేశారు. శుక్రవారం రోజున ఒక దూడను చెట్టుకు కట్టేసిన ప్రాంతంలో పులి సంచరించినట్లు అధికారులు నిర్ధారించారు. ప్రస్తుతం రెస్క్యూ టీమ్ పులిని పట్టుకునే ప్రయత్నాల్లో ఉందని , ప్రజలు ఒంటరిగా అటవీ ప్రాంతాలకు లేదా పొలాలకు వెళ్లవద్దని సూచించారు. చౌదారం, విఠలాపూర్, గంగాపూర్, మాచాపూర్, కిష్టాపూర్, మల్లారం, అనంతసాగర్, రంగాయపల్లి, ఎల్లాయిపల్లి, కమ్మర్లపల్లి, మైలారం, అల్లిపూర్ మరియు గుండారం గ్రామాల్లో నివసించే ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సి ఐ శ్రీను కోరారు.వన్యప్రాణి సంరక్షణ మరియు ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ పోలీసు మరియు అటవీ శాఖ అధికారులకు సహకరించాలని సి.ఐ. శ్రీను విజ్ఞప్తి చేశారు.

## ముస్తఫానగర్ లో మహిళా సమైక్య భవనంకు భూమి పూజ...

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 16 గంభీరావుపేట మండల రిపోర్టర్




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామం లో సోమవారం ఎన్.ఆర్ ఈజీఎస్ నిధుల నుండి మహిళా సమైక్య భవనముకు మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు ఎల్ భాగ్య మరియు ముస్తఫానగర్ సర్పంచ్ బండ సుకన్య ఉప సర్పంచ్ సిబ్బంది దేవేందర్ మరియు పాలకవర్గం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు అయినా ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మహిళా సమైక్య భవనముకు 10 లక్షల రూపాయలతో నూతన భవనం నిర్మాణాన్ని చేపట్టి మహిళలకు ఆరు నెలల్లో భవనం పూర్తి చేసి మహిళలకు అప్పజెప్తామని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు భాగ్య సీసీ బాబుసర్పంచ్ బండ సుకన్య ఉపసర్పంచ్ శివంది దేవేందర్ వార్డు సభ్యులు సరస్వతి రమేష్ భారతి. కృష్ణ కాంత్ యాదవ్ సాగర్. లావణ్య. దివ్య. వివో అధ్యక్షురాలు శివంది సుజాత. సిఎ భారతి. ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్య.మహిళా సంఘ సభ్యులు.వివిధ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## కోలమద్ది లో పశువుల కొట్టం దగ్ధం

**- ఒక దూడ ప్రాణాపాయ స్థితి**

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 16 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కోలమద్ది గ్రామంలోని పిట్ల బాలరాజ్ కు చెందిన పశువుల కొట్టంలో అగ్నిప్రమాదం సంభవించింది పశువుల కొట్టం పూర్తిగా దగ్ధం అవడంతో పాటు గడ్డివాము ద్విచక్ర వాహనము కూడా మంటల్లో కాలిపోయిన యి అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో కోట్టం లో ఉన్న రెండు దూడలకు మంటలు అంటుకున్నాయి అందులో ఒక దూడ త్రివంగ గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు మరో దూడకు స్వల్ప గాయాలు కాగా వెంటనే స్థానికుల సహకారంతో చికిత్స అందిస్తున్నారు మంటలు ఎలా చెలరేగాయన్న విషయంపై స్పష్టత రాలేదు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం అవుతుంది స్థానికులు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తెచ్చారు ఈ ఘటనతో పిట్ట బాలరాజుకు భారీ ఆస్తి నష్టం వాటిల్లినట్టు సమాచారం. బాలరాజు ను ప్రభుత్వం అధికారులు బాధ్యత కుటుంబానికి తగిన పరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దుబ్బాక.నూతన కౌన్సిలర్ లని సన్మానించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 16 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.





సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పట్టణంలోని నూతన కౌన్సిలర్లను సన్మానించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక పట్టణంలోని 14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు తునికి సురేష్, 15 వ వార్డు అనంతుల భాగ్యమ్మ శ్రీనివాస్, 18 వ వార్డు శ్రీరామ్ సరస్వతి నరేందర్, 20 వార్డు అయిరెని అఖిల సాయితేజ గౌడ్ గార్ల ను ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి .ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, దుబ్బాక అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా నూతన కౌన్సిలర్లు సేవ చేయాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి,జిల్లా నాయకులు మల్లుగారి రామచంద్ర రెడ్డి, సిరిసిల్ల నరేష్,సాయి కుమార్, పోగుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ముస్తాల అరుణ.

- వైస్ చైర్మన్‌గా మేడిశెట్టిఉమా ఎన్నిక.
- బీఆర్‌ఎస్‌కు మద్దతుగా చేతులెత్తిన కాంగ్రెస్ కౌన్సిలర్.
- క్రాస్ ఓటింగ్‌తో కాంగ్రెస్ శిబిరంలో కలకలం.
- చేర్యాల మున్సిపల్ పీఠం బీఆర్‌ఎస్ ఖాతాలోకి.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మున్సిపాలిటీలో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగి చివరకు బీఆర్ఎస్ పార్టీ పీఠాన్ని కైవసం చేసుకుంది. సోమవారం చేర్యాల పాత ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ముస్త్యాల అరుణ చైర్‌పర్సన్‌గా ఎన్నిక కాగా, మెడిశెట్టి ఉమా వైస్ చైర్మన్‌గా ఎంపికయ్యారు. చైర్‌పర్సన్ ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ముస్త్యాల అరుణకు బీఆర్ఎస్‌కు చెందిన ఏడుగురు కౌన్సిలర్లు మద్దతుగా చేతులు ఎత్తారు. అయితే కాంగ్రెస్ పార్టీకి చెందిన 1వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు వెంకటమ్మ కూడా బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఓటు వేయడం రాజకీయంగా కలకలం రేపింది. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థికి మెజారిటీ లభించి చైర్‌పర్సన్ పీఠం ఖాయం అయింది. ఇక కాంగ్రెస్ పార్టీ తరఫున కొమ్ము రాజేశ్వరి చైర్‌పర్సన్ అభ్యర్థిగా బరిలో నిలిచినప్పటికీ, ఆమెకు కేవలం నలుగురు కాంగ్రెస్ కౌన్సిలర్ల మద్దతు మాత్రమే లభించింది. కాంగ్రెస్ కౌన్సిలర్ క్రాస్ ఓటింగ్ పార్టీ శ్రేణుల్లో తీవ్ర చర్చకు దారి తీసింది.

**చేర్యాల లో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నేతలు.**

వైస్ చైర్మన్ ఎన్నికలోనూ బీఆర్ఎస్ ఆధిపత్యం.

వైస్ చైర్మన్ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా వెలుగల దుర్గయ్యను ప్రతిపాదించగా ఐదుగురు కౌన్సిలర్లు మాత్రమే మద్దతు తెలిపారు. మరోవైపు బీఆర్ఎస్ అభ్యర్థి మెడిశెట్టి ఉమాకు మెజారిటీ సభ్యుల మద్దతు లభించడంతో ఆమె వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితంతో చేర్యాల మున్సిపల్ పీఠం పూర్తిగా బీఆర్ఎస్ ఖాతాలోకి వెళ్లింది. కాంగ్రెస్ కౌన్సిలర్ క్రాస్ ఓటింగ్ వ్యవహారం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారగా, రానున్న రోజుల్లో దీనిపై కాంగ్రెస్ పార్టీ ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# పాడే మోయడాని ముందుకు రాని గ్రామస్తులు.

- కుల బహిష్కరణకు గురైన వ్యక్తి అంత్యక్రియల్లో పాడె మోయడానికి ముందుకు రాని గ్రామస్థులు.
- గ్రామస్తులను, దూరపు చుట్టాలను పాడె మోయకూడదని ఆజ్ఞాపించిన.గ్రామ కాంగ్రెస్ సర్పంచ్.
- కాళ్లు మొక్కుతామని వేడుకున్నా కనికరించని కాంగ్రెస్ సర్పంచ్, పెద్ద మనుషులు.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 16



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కందనకుంట గ్రామంలో అమానవీయ ఘటన.చోటుచేసుకుంది ఎదుల రాజేశం కుటుంబాన్ని కుల బహిష్కరణ చేసిన పెద్దలు.ఎదుల రాజేశం మృతి చెందగా అతని పాడె మోయకూడదని ఆజ్ఞాపించిన గ్రామ సర్పంచ్, కుల పెద్దలు అతని మృతదేహాన్ని ముట్టుకునేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో, పాడె మోసిన భార్య, అక్కలు, సొంత కుటుంబసభ్యులు

# ది పిరమిడ్ స్పిరిచువాల్ సొసైటి మూమెంట్.

మేకార్తి దినపత్రిక 16 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

పదము పదము కలిస్తే. పాటవుతుంది నీ శ్వాసను గమనిస్తే అదే ధ్యానం అవుతుంది ఓనమాలు నేర్చుకుంటే చదువొస్తుంది శ్రద్ధగా ధ్యానం చేస్తే జ్ఞానం వస్తుంది కొంత కొంత ధ్యానమైన మనకు మేలు చేస్తుంది గోరంత ధ్యానమైన లాభమెంతో కలుగుతుంది. పదము పదము కలిస్తే. పాటవుతుంది నీ శ్వాసను గమనిస్తే అదే ధ్యానం అవుతుంది ఓనమాలు నేర్చుకుంటే దువొస్తుంది శ్రద్ధగా ధ్యానం చేస్తే జ్ఞానం వస్తుంది చదువుకునే పిల్లలయితే క్రమం తప్పకుండా రోజూ ధ్యానం చేస్తే తెలివి పెరుగుతుంది పావుగంట సేపైనా పద్ధతైన ధ్యానం జ్ఞాపక శక్తిని పెంచి చురుకుదనం ఇస్తుంది ఉపాధ్యాయులు చెప్పే పాఠమర్తమవుతుంది పరీక్షలకు భయపడే బాధ పారి పోతుంది పదము పదము కలిస్తే. పాటవుతుంది నీ శ్వాసను గమనిస్తే అదే ధ్యానం అవుతుంది ఓనమాలు నేర్చుకుంటే చదువొస్తుంది శ్రద్ధగా ధ్యానం చేస్తే జ్ఞానం వస్తుంది

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్ రహీంను పరామర్శించిన. కొండూరి రవీందర్ రావు...



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 16 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ఎస్ ఎస్ కేబుల్ రిపోర్టర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీం గారిని కొండూరి రవీందర్ రావు పరామర్శించారు ఇటీవల అబ్దుల్ రహీం తల్లి మృతి చెందగా ఈ విషయం తెలుసుకొని తన పగడ సంతాపం తెలిపారు.. వారి వెంట శివంది దేవేందర్ రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హర హర మహాదేవ శంభో శంకర

- శివనామ స్మరణతో మారుమోగుతున్న దేవాలయాలు
- పంచలింగాల శివాలయంలో విశేష అభిషేకాలు

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి

కాకతీయుల రాజుల నుండి నేటి వరకు పూజలు అందుకుంటున్న పంచలింగాల శివాలయములో వేద పండితుల పర్యవేక్షణలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో 1000 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తర్వాత పునర్నిర్మాణం చేసిన పంచలింగాల శివాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా, హైదరాబాదు నుండి భక్తులు వచ్చి ప్రత్యేక పంచ



అమృతాలతో అభిషేకాలు నిర్వహించి తన్మయం చెందారు. పురాతన దేవాలయం కావడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో కోరిక కొలిచే కోరికలు నెరవేరుతున్నాయి. భక్తులు ఎంతో ప్రగాఢ విశ్వాసముతో తరలివస్తు విశేష పూజలు నిర్వహిస్తూ ఇక్కడనే జాగారం అనంతరం సోమవారం ఉదయం అభిషేకం చేసుకున్న తర్వాతనే హైదరాబాదుకు వెళ్తామని భక్తులు తెలిపారు. దేవాలయ నిర్మాణానికి భక్తిశ్రద్ధలతో విరాళాలు ఇచ్చిన దాతలు కుటుంబ సమేతంగా తరలివచ్చి అభిషేకాలు నిర్వహించి శివపార్వతుల అనుగ్రహానికి పాత్రులు అవుతున్నారు. ఐదు గర్భగుళ్లలో కొలువుదీరిన శివుడికి, గణపతికి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, పార్వతీమాతకు, నాగేంద్ర స్వామికి, తో పాటు నవగ్రహాలకు కూడా భక్తులు విశేష పూజలను నిర్వహిస్తున్నారు. పంచలింగాల శివాలయములో ఆత్మకూరు సర్పంచి దంపతులు పర్వతగిరి మహేశ్వరి రాజు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. దర్శనానికి వచ్చే భక్తులందరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సకల సౌకర్యాలను కల్పిస్తుంది. మండలంలోని కటాక్షపురం త్రికుటాలయములో వేద పండితుల పర్యవేక్షణలో భక్తులతో సర్పంచి షబీనా గఫూర్ దంపతులు పూజలు నిర్వహించారు. అక్కంపేటలోని శివాలయములో సర్పంచి ముద్దం సాంబయ్య దంపతులు గ్రామస్తులతో కలిసి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో హరహర మహాదేవ శంభో శంకర.. శివ శివ శంకర శంభో శంకర హర హర మహాదేవ అంటూ నామస్మరణతో దేవాలయాలు మారుమోగుతున్నాయి.

# బ్రిటిష్ నిరంకుశత్వంపై పోరాడిన గొప్ప యోధుడు సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

- బాదావత్ భాస్కర్ నాయక్...

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి

నర్సంపేట నియోజకవర్గంలోని గ్రామం తండాలలో శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం ఆ మహనీయుడి జయంతి వేడుకల సందర్భంగా చెన్నారావుపేట మండలంలోని బాపునగర్ గ్రామంలో గోర్ సేన బంజార గిరిజనుల బోగ్



బండారో కార్యక్రమం మండల అధ్యక్షులు బాదావత్ భాస్కర్ నాయక్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి జాబ్ భోగి నైవేద్యం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం బంజారా సమాజానికే పరిమితమైన దైవం కాదు ఆయన యావత్ భారతదేశానికి ముఖ్యంగా అనగారిన వర్గాలకు ఒక గొప్ప మార్గదర్శి మరియు ఆదర్శప్రాయుడైన గురువు 18 వ శతాబ్దంలో ఆయన బోధించిన జీవన సూత్రాలు చేసిన పోరాటాలు నేటికీ సమాజానికి ఎంతో అవసరం అయినా కేవలం ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు ఒక సామాజిక సంస్కర్త ప్రకృతి ప్రేమికుడు గొప్ప యోధుడు సేవాలాల్ మహారాజ్ చేసిన ముఖ్యమైన పోరాటాలు తన జీవితకాలంలో తమ జాతి సాంస్కృతిని స్వధర్మాన్ని కాపాడుకోవడానికి ఆయన అలుపెరుగని, అనేక రకాల రాజకీయ సవాళ్లను ఎదుర్కొని బ్రిటిష్ నిరంకుశత్వం పై పోరాటం చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధారావత్ కిషన్ నాయక్, మేఘ్య, రాజు, రాజేందర్, వీరన్న, రోజా, మోహన్, హతిరాం, రామ్ సింగ్, నరసింహ, రాజు, సురేష్, గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.
45

# బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ జయంతి : హాజరైన పెగడపల్లి ఏఎంసి చైర్మన్ బుర్ర రాములు గౌడ్

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి



బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ జయంతి పురస్కరించుకొని జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ఏడు మాటలు పల్లి తండాలో సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి అతిథిగా పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి,మున్సిపల్ పంచాయతీ స్థానిక సర్పంచ్ మేక శ్రీవాణి సుధాకర్ రెడ్డి నరసింహం పేట సర్పంచ్ సందీ రాజమణి మల్లారెడ్డి, స్థానిక ఉప సర్పంచ్ అజ్మీర రజిత సేకర్ నాయక్. ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి లా ఆధ్వర్యంలోని సర్పంచులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్ లింగంపల్లి మహేష్ అజ్మీర ఆంజనేయ,మాజీ సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, గూడెం పెద్ద రాములు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి నాయక్, జీవన్ నాయక్, వార్డు సభ్యులు మార్కెట్ కమిటీ సభ్యులు బంజారా సోదరులు తదితరులు పాల్గొన్నారు

# బుగ్గారం లో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జెడ్పిటిసి బాధనేని రాజేందర్

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి



మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ సాంబశివుని ఆలయంలో బుగ్గారం మండలం తాజా మాజీ జడ్పీటీసీ బాధినేని రాజేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా బాదినేని రాజేందర్ మాట్లాడుతూ బుగ్గారం మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలకు శాంతి--సౌభాగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో బుగ్గరాం గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ - రాజయ్య 12 వార్డు మెంబెర్ జక్కుల లింగ రెడ్డ్ స్థానిక నాయకులు పెద్దన్నావేణి రాఘన్న చుక్క సుధాకర్ గంజి జగన్ గంజి పరందములు, పొల్లం పెల్లి మల్లేశం కట్కూరి అంజయ్య గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య సంఘం నాయకులు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో శ్రీ పార్వతీ సమేత

- శ్రీ సంగమేశ్వర స్వామి వారి పంపిణీ దేవస్థానం
- దాములూరు ళి కూడలిరి లో బిస్కెట్లు పాలు వృద్ధులకు 1000 మందికి ఉచిత పంపిణీ

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నందిగామ ఆర్యవైశ్య సంఘం నాయకులు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఆలయ ప్రాంగణం లో గల ప్రత్యేక కౌంటర్ నందు చిన్నపిల్లలకు వృద్ధులకు 1000 మందికి బిస్కెట్ ప్యాకెట్ పాలు ఉచిత పంపిణీ గావించారు ఈ కౌంటర్ ను ఆలయ కమిటీ చైర్మన్ గింజుపల్లి శ్రీనివాసరావు కార్యనిర్వహణాధికారి యన్.నరసింహమూర్తి లు వీరులపాడు పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ అభిమన్యు సోషల్ మీడియా ఆర్టిస్ట్ పూర్ణ లు ప్రారంభించారు ఈ సందర్భంగా బిస్కెట్లు పాలు వృద్ధులకు చిన్న పిల్లలకు సమకూర్చిన పారేపల్లి సాయిబాబు ను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు ఈ కార్యక్రమానికి బిస్కెట్ ప్యాకెట్లు మరియు పాలు సమర్పించిన స్వర్గీయ కపిలవాయి ధనలక్ష్మీ స్మరించుకుంటూ వారి భర్త శ్రీ కపిలవాయి మల్లికార్జునరావు వారి కుమారుడు శ్రీ కపిలవాయి గంగాధర్ (గంగా) యూక్ మన్నేపల్లి వినయ్ కుమార్ -అలేఖ్య దంపతులు టకొణతమాత్మకూరుఊ కు కృతజ్ఞతలు తెలిపారు

# మహాశివరాత్రి సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆలయాలను సందర్శించిన తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ దంపతులు..



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి

నేడు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పటాన్చెరు తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ రమాదేవి దంపతులు ఈ రోజు ఉదయం పటాన్చెరువు డివిజన్ పరిధిలోని పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో గల శివాలయం( మాణిక్ ప్రభు ఆలయం), జేపీ కాలనీలో గల శివాలయం, మరియు బండ్లగూడ శివాలయాలలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మెట్టు కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజాస్వామ్య రక్షణతోనే రాజ్యాంగ రక్షణ

**- ఐ ఎల్ పి ఎ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్**

మేకార్తి దినపత్రిక

అణగారిన పీడిత ప్రజలు ఐక్యమై ప్రజాస్వామ్యాన్ని రక్షించుకున్నపుడే రాజ్యాంగం రక్షించబడుతుందని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ అన్నారు. భారత నాస్తిక సమాజం 54వ వ్యవస్థాపక దినోత్సవం, భా.నా స వ్యవస్థాపకులు డాక్టర్ జయగోపాల్ రెండవ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం జిల్లా కేంద్ర పౌర గ్రంథాలయంలో రాజ్యాంగం ప్రస్తుత పరిస్థితులు అనే అంశంపై భా.నా.స జాతీయ సమన్వయకర్త జె రవి అధ్యక్షతన ఆదివారం జరిగిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వేల సంవత్సరాలుగా భారతదేశంలోని మెజార్టీ ప్రజలను కులం, అంటరానితనం పేరుతో అణచివేసారని, బ్రాహ్మణీయ ఆధిపత్య పాలకులు మనుధర్మ శాస్త్రం పేరుతో దేశ మూలవాసి ప్రజలను విద్యకు, ఆస్తికి, అధికారానికి దూరం చేశారని, దేశంలో సగభాగమైన మహిళలను సైతం శూద్రుల లాగానే అణచివేశారని ఆ అణిచివేత కారణమైన మనుధర్మ శాస్త్రాన్ని 1927లో తగలబెట్టిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వాతంత్రానంతరం సమానత్వం, సౌభ్రాత్రుత్వంతో కూడిన రాజ్యాంగాన్ని అందించారని, ఎస్సీ ఎస్టీలకు విద్యా ఉద్యోగాలతో పాటు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. రాజ్యాంగం మెజార్టీ ప్రజలకు వ్యతిరేకంగా ఉందని పెరియార్ రాజ్యాంగాన్ని తగలబెట్టారని, స్వాతంత్రం వచ్చిన సందర్భంలో కూడా వెండి సంకెళ్లు పోయి బంగారు సంఖ్యల్లో పడ్డాయని పెరియార్ అన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం రాజ్యాంగంలో ఎన్ని హక్కులు పొందుపరిచినప్పటికీ ఆ రాజ్యాంగ అమలు దోపిడీ పాలకుల చేతిలో ఉండడం వల్ల రాజ్యాంగాన్ని వారికి అనుకూలంగా సవరణలు చేసుకుంటూ ప్రజల్ని మరింత అణిచివేస్తున్నారని, ప్రజాస్వామ్య రక్షణతోనే రాజ్యాంగ రక్షణ జరుగుతుందని ప్రజాస్వామ్య రక్షణ జరగాలంటే నైతిక విలువలు కలిగిన జయగోపాల్, పెరియార్ లాంటివాళ్ళు చట్టసభల్లోకి వెళ్లాలని మెజార్టీ ప్రజలైన ఓబీసీలు చట్టసభల బయట ఉండడం వల్ల ఎస్సీ, ఎస్టి ప్రజా ప్రతినిధులు చట్టసభల్లో ఆధిపత్య దోపిడి కులాల పార్టీలకు బానిసలుగా బతకాల్సి వస్తుందని అన్నారు. ఇంటింటికి రాజ్యాంగ చేర్చడం ద్వారానే ప్రజల్ని చైతన్య పరచి విలువల సమాజాన్ని నిర్మితం చేయొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైటర్స్ అకాడమీ చైర్మన్, లీడర్ పత్రిక ఎడిటర్ వి.వి. రమణమూర్తి సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. బా.నా.స వ్యవస్థాపకులు డాక్టర్ జయగోపాల్ పెరియార్ సిద్ధాంత బాటలో జీవితాన్ని త్యాగం చేసి ఎన్నో ఉద్యమాలు చేయడమే కాకుండా కుటుంబాన్ని మొత్తం పెరియార్ సిద్ధాంత ఉద్యమంలో భాగస్వాములను చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వేదాంత మౌర్య మాట్లాడుతూ బాల్య దశ నుండే విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అలవరచడకోసం సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేసిన ఘనత జయగోపాల్ కు దక్కుతుందని అన్నారు. సిపిఐ ఆంధ్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె వి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపర్చినట్లుగా సమానత్వం అనేది బూటకంగా మారిందని, దేశంలో ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులతో జైళ్లలో పెట్టడం సర్వ సాధారణమైందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించిన శక్తులే నేడు ఆ రాజ్యాంగాన్ని అమలు చేసే స్థానంలో ఉండడం వల్ల వారి ఇష్టానురీతిగా చట్టాలు సవరణ చేయడమే కాకుండా ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాలను సరళతరం చేయాల్సిన పాలకులు చట్టాలను భారత న్యాయ సన్నిహిత పేర్లతో మరింత కఠినతరం చేస్తున్నారని అన్నారు. శ్రామికుల హక్కులు కాలరాసే చట్టాలను తీసుకురావడం కూడా చేస్తున్నారని అన్నారు. జీవరాశులు నివసించే ఖనిజ సంపదలను, సహజ వనరులను ధ్వంసం చేయడం వల్లనే జంతువులు ఊళ్ళ మీద పడుతున్నాయని, ఖనిజ సంపదలు సమృద్ధిగా ఉండే ప్రాంతంలో ఉన్న మావోస్టులను అంతమొందిస్తున్నారని అన్నారు. రాజ్యాంగం ప్రజలకు స్వేచ్ఛను కల్పించినప్పటికీ ఆది మాటలకే పరిమితమైందని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉండే మీడియా కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తున్న దుస్థితిలో ప్రజాస్వామ్యముందని అన్నారు. పాలకుల దోపిడీని గుర్తించే బాటలో ప్రజలు ముందుకు సాగుతున్నారని అన్నారు. జయగోపాల్ ఆలోచనలను నేటి తరం ప్రజల్లోకి తీసుకెళ్లడమే




ఆయనకిచ్చే నిజమైన నివాళని అన్నారు. భా.నా.స ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామమూర్తి మాట్లాడుతూ భారత నాస్తిక సమాజం అంటే మూడ నమ్మకాలపైనే పనిచేయడం కాదు. మానవ హక్కులు, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటం చేయడమని అన్నారు. రాజ్యాంగంలో ప్రజల మేలు కోసం, దేశ రక్షణ కోసం, జీవించే హక్కు కోసం ఎన్నో ఆర్టికల్స్ పొందుపరిచారని, ఆదివాసీ ప్రాంతాలను రక్షించడంతో పాటు అడవులను రక్షించడం కోసం రాజ్యాంగంలో పొందుపరచారని, ఎన్నో హక్కులను పొందుపరచిన రాజ్యాంగ మౌలిక సూత్రాలను పాఠ్య పుస్తకాల్లో పొందుపరచాలని డిమాండ్ చేసారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసినప్పుడే ప్రజల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. సెక్యులర్ దేశమని మాట్లాడుతున్నా మత మూఢత్వాలతో పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీమ్ సేన నాయకులు రవి సిద్ధార్థ మాట్లాడుతూ సర్వ సత్తాక గణతంత్ర దేశంగా ప్రకటించుకొని, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం వ్రాసుకున్న రాజ్యాంగం అమలులో లోపాల వల్ల నష్టం జరుగుతుందని అన్నారు. సెక్యులర్ దేశమంటూనే మతోన్మాదాన్ని పెంచి ప్రజలను అల్లకల్లోలం చేస్తున్న పాలకుల కుట్రలను అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుల వ్యవస్థ, మనుధర్మం, భారత రాజ్యాంగం పట్ల స్పష్టమైన అవగాహన కలిగిన జయగోపాల్ ప్రజలను చైతన్యం చేసి పోరాటాలకు సమాయత్తం చేయడంలో జీవితాన్నే త్యాగం చేశారని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి పాలకులు ఇవిఎం ల ద్వారా దొడ్డి దారిన మూడోసారి అధికారంలోకి వచ్చారని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ల ద్వారా చట్టసభల్లోకి ప్రవేశిస్తున్న ఎస్సీ, ఎస్టీ లు నిస్సాయులుగా ఉన్నారని, ఎస్సీ లకు ప్రత్యేక నియోజకవర్గాల లేనందునే వారు బానిసలుగా కొనసాగుతున్నారని, ఎస్సీ లకు ప్రత్యేక నియోజకవర్గాల కోసం అంబేద్కర్ కృషి చేస్తే గాంధీ అడ్డుకొని నష్టం చేశాడని అన్నారు. రాజ్యాంగం రూపంలో మనుధర్మ శాస్త్రం అమలవుతుందని అన్నారు. రాజ్యాంగ అమలు కోసం, సమానత్వం కోసం ప్రజలను సమాయత్తం చేయాలని అన్నారు. బడా వ్యాపారులు చేసిన లక్షల కోట్ల అప్పులు మాఫీ చేసే పాలకులు చిన్న, సన్నకారు ప్రజలకిచ్చిన రుణాలను ముక్కు పిండి వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించి, తిరుగుబాటు చేస్తున్న ప్రజలను టార్గెట్ పెట్టి చంపడం ఏ దేశంలో లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైతన్య మహిళ సంఘం నాయకురాలు డి లలిత మాట్లాడుతూ ప్రజలకు వ్యతిరేకమైన భావజాలాన్ని ప్రజలపై రుద్దుతున్న బిజెపి దాని అనుబంధ విభాగాలను వ్యతిరేకించాలని అన్నారు. కుటుంబాల ఐక్యతతో భావజాల వ్యాప్తితో ముందుకు సాగాలని అన్నారు. భా.నా.స విశాఖ జిల్లా అధ్యక్షులు నూకరాజు మాట్లాడుతూ మూడనమ్మకాల వల్ల పేద ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని ప్రజలకు వివరించడంలో జయగోపాల్ కీలకపాత్ర పోషించారని, పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగపూరిత ఉద్యమాలు చేసిన జయగోపాల్ స్ఫూర్తితో మతతత్వ రాజకీయాలను ఎదురించాలని అన్నారు. మనువాద పాలకుల కుట్రలను గమనించాలని, రాజ్యాంగ స్ఫూర్తికి కలుగుతున్న నష్టాన్ని, ప్రజాస్వామ్యానికి కలిగిన ప్రమాదాన్ని గుర్తించాలని అన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగిస్తున్న పాలకులు హిందూ మతానికి ప్రమాదం కలుగుతుందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్న వారు రాజ్యాంగ పరిరక్షణ కోసం, విలువల రాజకీయ స్థాపన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ దళిత హక్కుల సంఘం నాయకులు బి వెంకట్రావు, బా.నా.స మహిళా విభాగం నాయకురాలు జె శ్యామల, స్వప్న, లలిత, స్వర్ణ, సరళ, లక్ష్మీ, సంతోష్, బి జోగినాయుడు, బోనేల కుమారస్వామి, త్రిలోచనరావు, శ్రీనివాసరావు, న్యాయవాది అప్పారావు, డార్విన్ రాము తదితరులు పాల్గొని మాట్లాడగా బా.నా.స మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ మురళి వందన సమర్పణ చేశారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి16 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. హిందువులు ఆచరించే ముఖ్యమైన పండగ శివపార్వతుల వివాహ మహోత్సవం ఆదివారం రాత్రి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. శీతాకాలం చివర్లో వేసవి కాలం ముందు వచ్చే మాఘ మాసంలో మహాశివరాత్రి అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటామని శివరాత్రి విశిష్టత గురించి వేద పండితులు భక్తులకు తెలిపారు. శివపార్వతుల అనుగ్రహంతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు దీవించారు. భక్తులు స్వామి వారికి కర్ణ కానుకలు సమర్పించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శివరాంచరణ్ చైర్మన్ గౌతమ్ రావు, సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్, డాక్టర్ చంద్రశేఖర్ రావు, కాశీనాథం, రాఘవేంద్రరావు, శ్రీనివాస్, శంకర్, విశ్వనాధం, రాజేందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మక్కన్ సింగ్ చేస్తున్న అభివృద్ధికి ప్రజల మద్దతు

**- రామగుండంలో కాంగ్రెస్ ఘన విజయం**
**- సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్**



మేకార్తి దినపత్రిక

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా సింగరేణి ఏరియా వర్క్‌షాప్‌లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించారని పేర్కొన్నారు. నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు సమకూర్చి మౌలిక వసతులు, ప్రజా సేవలను మెరుగుపరుస్తున్న నాయకత్వంపై ప్రజలు విశ్వాసం ఉంచారని తెలిపారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు ప్రజలే తమ ఓటు ద్వారా తగిన సమాధానం ఇచ్చారని అన్నారు. ప్రతి బస్తీ, ప్రతి డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని, రామగుండం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ప్రజా తీర్పును గౌరవించి ప్రతిపక్షాలు కూడా అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బంద్ర శంకర్, బాలాజీ సింగ్, చెరుకు ముత్యం, రాజమౌళి, నాగరాజు, ఏఐటీయూసీ నాయకులు బలుసు రవి, సాయన్న, నాగేందర్, జావీద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయోత్సవాలను జరుపుకున్నారు.

# శివనామ స్మరణతో మారుమోగుతున్న నల్లమల

**- మహాశివరాత్రి సందర్భంగా భక్తులతో నిండిన శైవక్షేత్రాలు**

మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం శివనామస్మరణతో మార్మోగుతుంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీశైలం వెళ్లే భక్తులు మన్ననూరులోని శివాలయం మరియు దోమల పెంటలోని శివాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపి శ్రీశైలం లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి వెళు న్నారు. ఇందులో భాగంగా దోమల పెంట గ్రామంలోని శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీశైలం వెళ్లే భక్తులకు మజ్జిగ మరియు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీశైలం దర్శనానికి వెళ్తున్న భక్తుల వాహనాలతో దోమల పెంట నుండి పాతాళ గంగ వరకు రద్దీ ఏర్పాటయింది. ఈ కార్యక్రమంలో శివాలయం ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ కటకం మహేష్ మరియు వార్డు మెంబర్ మేఘావత్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభోగంగా మహాశివరాత్రి వేడుకలు







మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 16:

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామం లో మహాశివరాత్రి సందర్భంగా భక్తి భావంతో నిర్వహించబడుతున్న విభూతితో తయారు చేసిన లక్ష ఎనిమిది వేల లింగార్చన మరియు శత మహా లింగార్చన ఎంతో వైభవంగా కొనసాగుచున్నవి. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు సమిష్టిగా పాల్గొని, పరమేశ్వరునికి భక్తిశ్రద్ధలతో లింగాలను నిర్మించి పూజలు నిర్వహించడం అత్యంత పుణ్యప్రదమైనది. విభూతితో రూపొందించిన లింగార్చన శివుని ఆరాధనలో ప్రత్యేక స్థానం కలిగినది. ఈ దృశ్యములు భక్తి, ఐక్యత, ఆధ్యాత్మికతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. గ్రామస్థులందరికీ, కార్యక్రమ నిర్వాహకులకు, పాల్గొన్న ప్రతి భక్తునికీ హృదయపూర్వక అభినందనలు. ఓం నమః శివాయ శివకృపాకటాక్షాలు అందరిపై ఉండాలి.

# సి.డి.ఆర్. సిలారపు దామోదర రాజనరసింహ మనిషిలో దాగిన మహాత్ముడు

మేకార్తి దినపత్రిక

సి (సమర్థత), నైపుణ్యం ఉన్న చేతులు ప్రజల కోసం పనిచేసే పరిపూర్ణత చెందిన మెరుపులు.ప్రతి పనిలో గొప్పపేరు, వారి చేసిన పనితీరే వేరు,దామన్న సమర్థతతో సబ్బండ వర్గాల జీవితాలలో విశ్వాసమనే జ్యోతి ప్రజ్వలింపచేశారు.డి (నిబద్ధత) ప్రజలే వారి నమ్మకం,రేయింబవళ్లు నిరంతర ప్రయత్నం అదే నిజమైన శ్రమకి ఆయుధం.ప్రజల సేవకే అంకితం ప్రజాపాలన ఆయన సొంతం, అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తులే




ధ్రువతారగా వెలుగుతారు,ఏపని చేసినా నిబద్ధతతో నిస్వార్థంతో అవిశ్రాంతంగా పోరాటం చేసిన చోటే విజయం పుడుతుంది.ఆర్ విశ్వాసం నమ్మకానికి నిలయం, పట్టు విడువని విక్రమార్కుడు లా ప్రజల అభివృద్ధికై చేసే ప్రయత్నాన్ని విడిచిపెట్టని వారు, ప్రజాదరణకు నిలయము, అవుతారు.నమ్మదగిన వారు నది వలె నిత్యప్రవాహంమై ఆత్మవిశ్వాసాన్ని నడిపించే అంతర్మధనంగా అమృతాన్ని చిలికే దేవతలవుతారు.సి.డి.ఆర్. లాంటి మనుషులు తక్కువే ఉన్నా,వాళ్ళతోనే ప్రపంచం నిలబడుతుంది, పని, ప్రేమ, ప్రామాణికత, ఈ మూడే వారి మంత్రం, జీవితాలను గొప్పగా మార్చే శాశ్వత తంత్రం! సిలారపు దామోదర రాజనర్సింహ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు.

# బంజారాల జాతి ముద్దుబిడ్డ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న అల్లదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి



మేకార్తి దినపత్రిక

ఆందోల్ నియోజకవర్గంలోని అల్లాదుర్గ్ మండలంలోని ఐ బి తండా గొల్ల కుంట తండా లలో బంజారాల జాతి ముద్దుబిడ్డ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి మాట్లాడుతూ ఈరోజు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి 1739 ఫిబ్రవరి 15న కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలోని సుర్గొండన్‌కొప్పలో జన్మించారు. ఆయనను బంజారా సమాజానికి సామాజిక సంస్కర్త మరియు ఆధ్యాత్మిక గురువుగా పరిగణిస్తారు. దేశవ్యాప్తంగా దాదాపు 10 నుండి 12 కోట్ల బంజారా సమాజ జనాభా ఉందని నమ్ముతారు అదేవిధంగా ఎవరైతే బంజారా జాతి ఊరికి చివరలో తండాలలో బతుకుతున్నారో వారిని వెలుగులో తేవడానికి ఎన్నో త్యాగాలు చేశారు సంతు సేవాలాల్ మహారాజు గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావు,గొల్ల కుంట తండా సర్పంచ్ మాన్యా నాయక్ ,×దీ తండా మాజీ సర్పంచ్ రంజిత్ ,మాజీ సర్పంచు శివారామ్సోషల్ మిడియా కోఆర్డినేటర్ జైపాల్,పలు తాండల నాయకులు శంకర్ నాయక్, జైపాల్ నాయక్, గోపాల్ నాయక్, రాములు నాయక్, రాజు నాయక్, శీను నాయక్, రమేష్ నాయక్, వెంకట్ నాయక్,పెద్దలు యువ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మల్యాల మండల కేంద్రంలో శివనామస్మరణ పోటెత్తిన భక్తజనం

మేకార్తి దినపత్రిక



మల్యాల మండల కేంద్రంలో స్వయంభూ శంభులింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. పర్వదినాల సందర్భంగా (ముఖ్యంగా మహాశివరాత్రి లేదా కార్తీక మాసం వంటి సమయాల్లో) ఈ క్షేత్రం భక్తుల కోలాహలంతో నిండిపోతుంది. అభిషేకాలు పూజలు తెల్లవారుజాము నుంచే భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనానికి గంటల సమయం పడుతున్నా భక్తులు ఓపికతో వేచి చూస్తున్నారు.?ప్రసాద వితరణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.

# ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన పైడిపల రఘు చాంద్

**- శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయం ఛైర్మెన్ పైడిపల రఘు చాంద్**

మేకార్తి దినపత్రిక

ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయం ఛైర్మెన్ పైడిపల రఘు చాంద్ శుభాకాంక్షలు తెలిపారు మహాశివరాత్రి ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించే మహత్తర పర్వదినమని, శివభక్తి ద్వారా మనసుకు ప్రశాంతత, జీవితానికి సరైన మార్గనిర్దేశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. శివుని అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు



కలగాలని ఆయన ఆకాంక్షించారు. ధర్మం, న్యాయం, సత్య మార్గంలో నడవాలని ఈ పర్వదినం మనకు సందేశం ఇస్తుందని పైడిపాలా రఘు చాంద్ తెలిపారు.శివరాత్రి ఉపవాసాలు, జాగరణ, అభిషేకాలు, ప్రత్యేక పూజల ద్వారా భక్తులు ఆత్మశుద్ధి సాధిస్తారని, ఇది చెడు అలవాట్లను విడిచిపెట్టి మంచి మార్గంలో నడవడానికి ప్రేరణనిస్తుందని ఆయన పేర్కొన్నారు. శివలింగారాధన ద్వారా సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత పెరుగుతాయని అన్నారు.మహాశివరాత్రి ఉపవాస పూజలు నిర్వహిస్తున్న భక్తులందరికీ ఆ శివయ్య ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ, ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, శ్రేయస్సు వెల్లివిరియాలని కోరారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలంతా భక్తిశ్రద్ధలతో శివనామస్మరణ చేస్తూ శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పర్వ దినం సందర్భంగా ప్రముఖులు స్థానిక ఎమ్మెల్యే కే .ర్ .నాగరాజు మరియు హన్మకొండ మాజీ ఎమ్మెల్యే. మర్తినేని ధర్మారావు హన్మకొండ ఆర్డీఓ రమేష్ రాథోడ్ కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తహసీల్దార్ కాజీపేట కే.రాజు డీ సి సీ ప్రెసిడెంట్ కూడా ఛైర్మెన్ ఇనుగల వెంకట్రామిరెడ్డి అడిషనల్ కలెక్టర్ హన్మకొండ కే.రవి తదితరులు దర్శించారని ఛైర్మెన్ తెలిపారు అలాగే ప్రజల శాంతి భద్రతలను మడికొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ పుల్యల కిషన్ వారి సిబ్బంది సేవలు అందించారని ఆయన తెలిపారు.

# మచ్చాపూర్‌లో ఆలయ పునర్నిర్మాణానికి విరాళాల వెల్లువ

**- శిథిలావస్థలోని పురాతన శివ ఆంజనేయ ఆలయానికి గ్రామస్తుల ముందడుగు**

మేకార్తి దినపత్రిక

మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న పురాతన భక్త ఆంజనేయ సమేత శివాలయ పునర్నిర్మాణానికి గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ఆలయ పునర్నిర్మాణానికి గ్రామానికి చెందిన దాతలు ఉదారంగా విరాళాలు



అందజేశారు. వేల్పుల మమత-సురేష్ దంపతులు రూ.14,012.25, లక్కర్స్ శ్రీలత-రవికుమార్ దంపతులు రూ.10,016, పెరుమాండ్ల రమ్య-ప్రవీణ్ దంపతులు రూ.10,016 మొత్తంగా రూ.34,044.25 నగదును ఆలయ ఛైర్మన్, శాశ్వత పురోహితులు దూపం మఠం రాజుకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ దూపం మఠం రాజు మాట్లాడుతూ, శివుడు-ఆంజనేయ స్వామి ఒకే గర్భగుడిలో ప్రతిష్ఠించబడిన ఆలయాలు అరుదుగా కనిపిస్తాయని పేర్కొన్నారు. కాకతీయుల పాలన కాలంలో పాలరాతి శివలింగంతో పాటు హనుమాన్ విగ్రహాన్ని పడమర ముఖ ద్వారంతో నిర్మించారని వివరించారు. ఈ ఆలయానికి చారిత్రక ప్రాధాన్యం ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గటికే నాగరాజు, దూపటి యుగేందర్, పత్తిపాక దామోదర్, వెంకటేశ్వర్లు, మొగసాని రమేష్, మంద రమేష్, బిల్ల చంద్రమౌళి, టప్పుకాని యాకయ్య, బిల్ల కోదండపాణి, కోల సునీల్, న్యాదం ప్రశాంత్, వనపర్తి నరేందర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తుల సహకారంతో ఆలయ పునర్నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహా శివరాత్రి సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్.

మేకార్తి దినపత్రిక

ఈ సందర్భంగా బీరంగూడ శివాలయం చైర్మన్ సుధాకర్ యాదవ్ , మల్లికార్జున నగర్ ఉన్న శివాలయ ధర్మకర్త ఆతేల్లి రవీందర్ , పటాన్చెరు చైతన్య నగర్ లో ఉన్న శివాలయ ప్రెసిడెంట్ రామకోటి గారు, జేపీ కాలనీలో ఉన్నటువంటి శివాలయ ప్రెసిడెంట్



శంకరప్ప , గొల్ల బస్సులో ఉన్న శివాలయంలో యాదవ సంఘం అధ్యక్షుడు దేవయ్య , సంతోష్ యాదవ్ మరియు కమిటీ సభ్యులు పృథ్వీరాజ్ ని సన్మానించి తదుపరి కార్యాలలో విజయీభవ అని దీవించారు.

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ నాయకులు, ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు బీరంగూడ గుట్ట మీద ఉన్న శివాలయంతో పాటు పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని పలు శివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించి భక్తులతో కలిసి శివనామ స్మరణలో పాల్గొన్నారు. శివాలయాల్లో భక్తుల సందడి మధ్య భక్తిశ్రద్ధలతో సాగిన పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. ప్రజల సుఖశాంతి, ఆయురారోగ్యాలు, సమృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఆధ్యాత్మికత మన సంస్కృతికి పునాది అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఆనందంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# శివరాత్రి వేళ బ్రహ్మంగారి కళ్యాణం వైభవం

**- గీసుగొండలో భక్తి పారవశ్యం... వేదఘోషల మధ్య ఘనంగా మహోత్సవం**

మేకార్తి దినపత్రిక

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గీసుగొండలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం మహావైభవంగా నిర్వహించారు. స్వామివారి, గోవిందమాంబ అమ్మవార్ల దివ్య కళ్యాణం



వేదఘోషల మధ్య భక్తిశ్రద్ధలతో సాగింది. లోకకళ్యాణార్థం నిర్వహించిన ఈ వేడుక భక్తులకు కనులపండుగగా నిలిచింది. ప్రఖ్యాత అర్చకులు, వేదపండితులు భిక్షపతి దైవజ్ఞ ఆధ్వర్యంలో కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళవాయిద్యాల నడుమ కళ్యాణ ఘట్టాలు ఘనంగా కొనసాగాయి. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. కళ్యాణకర్తలుగా తాటికొండ మల్లేశం--రమాదేవి దంపతులు సేవాభాగ్యం పొందారు. ఉభయదాతలుగా కర్ణకంటి సత్యనారాయణ, బ్రహ్మాచారి, రాజేంద్రచారి, రామ్మూర్తి, మొగిలి దంపతులు, తాటికొండ సత్యం దంపతులు తదితరులు పాల్గొన్నారు. పలువురు దంపతులు పీటలపై కూర్చుని స్వామివారి సేవలో పాల్గొని ఆశీర్వాదాలు అందుకున్నారు. మహాశివరాత్రి నాడు సాక్షాత్తు శివస్వరూపుడైన బ్రహ్మంగారి కళ్యాణం నిర్వహించడం వల్ల గ్రామానికి, భక్తులకు సకల శుభాలు కలుగుతాయని పురోహితులు ఆశీర్వచనం అందించారు. కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదాల పంపిణీ జరిగింది. భక్తి, శ్రద్ధ, సేవాభావం కలిసిన ఈ మహోత్సవం గీసుగొండలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది.

# శివోహం... శివోహం... శివోహం... శివోహం... శివోహం...ఓం నమశివాయ

మేకార్తి దినపత్రిక

అజ్ఞానాంధకారాన్ని చీల్చి జ్ఞాన సూర్యుడై ఉదయించే పరమశివుని జ్యోతిశిఖరం! నిద్రలో మునిగిన మనసులను మేల్కొలిపే జాగరణ వెలుగు దీపం! బయటి కన్నులు తెరవడం కాదు, అంతరంగంలో జ్ఞాన ద్వారాలు తెరవడం.! ఉపవాసం అంటే ఆకలి /కాదు, అరిషడ్వర్గాలకు దూరంగా నిలిచే ఆత్మనిగ్రహం! దుర్గుణాల పుష్పాలను ఈశ్వరార్పణం చేస్తూ మనసుని స్వచ్ఛమైన అభిషేకంగా మార్చడం.! నిరాకార జ్యోతి బిందువై ప్రతి హృదయంలో వెలిగే పరమాత్ముడు శివుడు! దుఃఖంలో ధైర్యం...సుఖంలో సమత...జీవితంలో జీవన్ముక్తి ప్రసాదించే కరుణాసాగరుడు.! మనసు,బుద్ధి, మార్గమై పరమాత్మతో అనుసంధానం కలిగించే రాజయోగం! సర్వోన్నతుడైన సర్వశక్తిమంతుని వైపు మన ప్రయాణం కొనసాగాలని గుర్తు చేసే మహాశివరాత్రి.! సృష్టి,స్థితి,లయలకు కారణమైన అర్ధనారీశ్వర తత్వమై నిలిచిన మహాదేవుడు!బ్రహ్మాది దేవతలు నమస్కరించే దేవాది దేవుడు!జ్యోతిర్లింగా రూపంలో భక్తిని స్వీకరించే శంభో శివ శంభో!మనస్ఫూర్తిగా ఒక్కసారి పిలిస్తే చాలు కొంగుబంగారమై కాపాడే బోలా శంకరుడు!భక్తి అనే గంగలో మనసును ముంచితే ప్రతి శ్వాసలో "శివోహం" అనే నాదం వినిపిస్తుంది.శివోహం... శివోహం... శివోహం...! మనసు పవిత్రమై... మాట మంగళకరమై...జీవితం శుభమై మారాలని పరమశివుని ఆశీస్సులు ఎల్లవేళలా మనపై కురియాలని కోరుతూ...హర హర మహాదేవ శంభో శంకర..ప్రతి ఒక్కరికీ పేరు పేరునా మహా శివరాత్రి శుభాకాంక్షలు.సిలారపు దామోదర రాజనర్సింహ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు.



# అచ్చంపేట నియోజకవర్గం లో ఘనంగా మహా రాత్రి ఉత్సవాలు

- శివనామస్మరణతో మార్మోగుతున్న ఆలయ ప్రాంగణాలు





మేకార్తి దినపత్రిక
మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నియోజకవర్గం వ్యాప్తంగా శైవక్షేత్రాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. అందులో భాగంగా శ్రీశైలం ఉత్తరద్వారంగా ప్రసిద్ధి చెందిన శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో స్వామివారి దర్శనం కోసం భక్తులు పోటెచ్చారు. ఉదయం నుండే వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. భక్తుల రాక సందర్భంగా తగిన ఏర్పాట్లను చేసినట్లు ఉమామహేశ్వర దేవాలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి ఈవో శ్రీనివాసరావు తెలిపారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసుల భద్రతను కూడా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దీనిలో భాగంగా పలకపల్లి స్టేజి సమీపంలో ఉన్న శ్రీ భవాని రామలింగేశ్వర దేవస్థానంలో తెల్లవారుజామునుండే భక్తులు పోటెత్తారు. శివనామ స్మరణతో ఆలయాల ప్రాంగణాలు మార్మోగుతున్నాయి. పరమేశ్వరుడిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు మరియు అభిషేకాలు చేస్తున్నారు. అదేవిధంగా ఈరోజు సాయంత్రం ఉమామహేశ్వర దేవస్థానంలో అమ్రాబాద్ మండలం నుండి కోలాట బృందాలు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయని ఈవో శ్రీనివాసులు తెలిపారు.

# కేతకి సంగమేశ్వర దేవస్థానము ఘనంగా శివరాత్రి మహోత్సవాలు

మేకార్తి దినపత్రిక
ఝరాసంగం మండలంలోని ప్రసిద్ధిగాంచిన కేతకి సంగమేశ్వర దేవస్థానం లోని శివరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నెల 15 వ తారీఖున మహా శివరాత్రి. హిందువులకు పరమపవిత్రమైన ఈ మహా పర్వదినాన లింగాకారుడైన ఆ పరమశివుని దివానుగ్రహం మనందరిపై కలుగుతుందని భక్తుల విశ్వాసం. అందుకే ఈ రోజు ఉపవాస, జాగరణలతో ఎంతో నిష్టగా ఆ శివయ్యను భక్తులు ప్రార్థిస్తారు. ఇది శివుడు మరియు పార్వతిల వివాహ రాత్రి, శివుని విశ్వ నృత్యం (తాండవం) రాత్రి లేదా శివలింగం కనిపించిన రాత్రిని గుర్తుచేస్తుంది. ఆచారాలు: భక్తులు ఉపవాసం ఉంటారు, ధ్యానం చేస్తారు, "ఓం నమః శివాయ" వంటి మంత్రాలను జపిస్తారు మరియు రాత్రంతా ప్రార్థనలు చేస్తారు. ఆచారాలు: ఒక ముఖ్యమైన ఆచారంలో పాలు, నీరు, తేనె లేదా పెరుగుతో అభిషేకం (శివలింగానికి స్నానం చేయడం) ఉంటుంది. ఇది ఆత్మపరిశీలన, అంతర్గత పరివర్తన మరియు దైవంతో అనుసంధానం కావడానికి ఒక సమయం. వివిధ పురాణాలు మహా శివరాత్రి యొక్క ప్రాముఖ్యతను వివరిస్తాయి. శైవ సంప్రదాయంలో ఒక పురాణం ప్రకారం, సృష్టి, స్థితి, లయ కారకుడైన శివుడు తాండవం చేసే రాత్రి ఇది. స్తోత్రాలు, శైవ గ్రంథాల పఠనం, భక్తుల హోరు ఈ విశ్వ నృత్యంలో చేరి, ప్రతిచోటా శివుని ఉనికిని గుర్తు చేస్తుంది. మరొక పురాణం ప్రకారం, ఇది శివుడు మరియు పార్వతి వివాహం



చేసుకున్న రాత్రి.౹1ర౹5ర వేరొక పురాణం ప్రకారం శివరాత్రి అనేది సంవత్సరానికొకసారి శివలింగాన్ని పూజించడం, గతంలో చేసిన పాపాలను ప్రక్షాళన చేసుకోవడానికి, పుణ్యమార్గంలో జీవించి కైలాసాన్ని చేరుకోవడం.౹1ర క్షీరసాగర మథన సమయంలో ఉద్భవించిన హాలాహలాన్నుంచి ప్రపంచాన్ని కాపాడటం కోసం శివుడు దాన్ని సేవించి కంఠంలో దాచుకుని నీలకంఠుడనే పేరు పొందిన రాత్రి ఇది. మండల లో వేద ప్రాంతాల నుంచి కాక పక్క రాష్ట్రాల నుంచి భక్తులు అనేకమంది రావడంతో కేతగి సంగమేశ్వర దేవస్థానం కిక్కిరిసిపోయింది. అలాగే చుట్టుపక్కల ప్రాంతాల వారు పాదయాత్రతో జంగమహేశ్వర స్వామిని దర్శనం చేసుకోవడంతో శివరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

# మహాశివరాత్రికి నిరంతర విద్యుత్ సరఫరా

- కరీంనగర్ సర్కిల్‌లో ప్రత్యేక ఏర్పాట్లు
- సూపరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్



మేకార్తి దినపత్రిక
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ పరిధిలో నిరంతర విద్యుత్ సరఫరా అందించినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ తెలిపారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా సర్కిల్ పరిధిలోని అన్ని శివాలయాల్లో ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఆలయాలు విద్యుత్ వెలుగులతో మిరుమిట్లు గొలిపేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ముందస్తుగా లోడ్ అంచనా వేసి ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచినట్లు, విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగలకుండా కత్తిరించినట్లు వివరించారు. లైన్లు పరస్పరం తగలకుండా స్పేసర్లు అమర్చినట్లు చెప్పారు. 24 గంటల పర్యవేక్షణకు అదనపు సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. అధికారులు క్షేత్రస్థాయిలో శివాలయాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమిష్టి కృషి, నిబద్ధతతో మహాశివరాత్రి వేడుకలు విజయవంతంగా నిర్వహించగలిగామని పేర్కొన్నారు.

# శ్రీ సహస్ర ఐశ్వర్య ఈశ్వర శివాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

- శివనామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు



మేకార్తి దినపత్రిక
ఆత్మకూరు మండలంలోని నాగయ్య పల్లి గ్రామంలో శ్రీ సహస్ర ఐశ్వర్య ఈశ్వర శివాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు
ఈ వేడుకల్లో స్థానిక సర్పంచి గుండాల క్రాంతి పట్టు వస్త్రాలు సమర్పించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామస్మరణతో పూజా కార్యక్రమం నిర్వహించి శివలింగానికి అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. గ్రామస్తులు శివుని ఆశీస్సులతో చల్లగా ఉండాలని గ్రామ అభివృద్ధి చెందాలని శివుని వేడుకున్నట్లు సర్పంచి గుండాల క్రాంతి తెలిపారు .దీనితోపాటు పలు గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో ఉదయం నుండి భక్తుల తాకిడి మొదలైంది మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని ఆత్మకూర్, నీరుకుల్లా ,పెద్దాపూర్ పెంచికలపేట ,నాగయ్య పల్లి గ్రామాల్లో శివనామస్మరణ మారుమోగుతున్నది భక్తులు ఉదయం 7 గంటల నుండి భక్తులు పెద్ద ఎత్తున ఓం నమ.శివాయ అంటూ దేవాలయాల్లో శివలింగాలకు అభిషేకం చేసి దర్శించుకున్నారు మహిళలు ఎక్కువగా జాగారణ ఉపవాసలు ఉన్నామంటూ పెద్ద ఎత్తున పాల్గొని శివలింగానికి అభిషేకం చేసి తన కోరికలను తీర్చాలని శివుని కోరుకుంటున్నామని పలువురు భక్తులు తెలిపారు.శివాలయంలో పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న నాగయ్య పల్లి సర్పంచ్ గుండాల క్రాంతి.


# శ్రీ సహస్ర ఐశ్వర్య ఈశ్వర శివాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

- శివనామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు



మేకార్తి దినపత్రిక
ఆత్మకూరు మండలంలోని నాగయ్య పల్లి గ్రామంలో శ్రీ సహస్ర ఐశ్వర్య ఈశ్వర శివాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో స్థానిక సర్పంచి గుండాల క్రాంతి పట్టు వస్త్రాలు సమర్పించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామస్మరణతో పూజా కార్యక్రమం నిర్వహించి శివలింగానికి అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. గ్రామస్తులు శివుని ఆశీస్సులతో చల్లగా ఉండాలని గ్రామ అభివృద్ధి చెందాలని శివుని వేడుకున్నట్లు సర్పంచి గుండాల క్రాంతి తెలిపారు .దీనితోపాటు పలు గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో ఉదయం నుండి భక్తుల తాకిడి మొదలైంది మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని ఆత్మకూర్, నీరుకుల్లా ,పెద్దాపూర్ పెంచికలపేట ,నాగయ్య పల్లి గ్రామాల్లో శివనామస్మరణ మారుమోగుతున్నది భక్తులు ఉదయం 7 గంటల నుండి భక్తులు పెద్ద ఎత్తున ఓం నమ.శివాయ అంటూ దేవాలయాల్లో శివలింగాలకు అభిషేకం చేసి దర్శించుకున్నారు మహిళలు ఎక్కువగా జాగారణ ఉపవాసలు ఉన్నామంటూ పెద్ద ఎత్తున పాల్గొని శివలింగానికి అభిషేకం చేసి తన కోరికలను తీర్చాలని శివుని కోరుకుంటున్నామని పలువురు భక్తులు తెలిపారు.శివాలయంలో పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న నాగయ్య పల్లి సర్పంచ్ గుండాల క్రాంతి.


# పురాతన దేవాలయాల అభివృద్ధి ఏ కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



మేకార్తి దినపత్రిక
పురాతన దేవాలయాల అభివృద్ధి ఏ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు శనివారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్ష కొండ గ్రామంలోని అతి పురాతనమైన జంగమయ్య ఆలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని పురాతన జంగమయ్య ఆలయాన్ని సందర్శించి దర్శించుకొన్నరు ఆలయ ప్రాంతంలో ఉన్న పురాతనమైన ఆనవాళ్లను పేరుగాంచిన జంగమయ్య గుట్టను దేవాలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు అనంతరం అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట్ ఉప సర్పంచ్ జయ, నరసయ్య, వార్డు సభ్యులు రాకేష్ చంద్రయ్య నవనీత ఇబ్రహీంపట్నం మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి నాయకులు మైపాల్ రాజేష్ అశోక్ గణేష్ మనోజ్ శివకుమార్ రాజేందర్ భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ శ్రీ, సంత్ సేవాలాల్ మహారాజ్ 287జయంతి వేడుకలు.

- సేవాలాల్ మహారాజ్ కమిటీ చైర్మన్ భూక్యా బిచ్య నాయక్..
- లంబాడీ జాక్ కన్వీనర్ భూక్య వెంకన్న.




మేకార్తి దినపత్రిక
నెక్కొండ మండలంలో సేవాలాల్ మహారాజ్ కమిటీ చైర్మన్ భూక్యా బిచ్య నాయక్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పరిసర ప్రాంతాల తండా యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో ర్యాలీ లో పాల్గొని సేవాలాల్ మహారాజ్ చేసిన బోధనలు, సేవలు గుర్తుచేసుకున్నారు. బంజారా సమాజ అభివృద్ధికి సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి మరువలేనిదని, యువత ఆయన ఆశయాలను కొనసాగించాలని చైర్మన్ భూక్యా బిచ్య నాయక్ పిలుపునిచ్చారు. ర్యాలీ తర్వాత అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా లంబాడీ జాక్ కన్వీనర్ భూక్య వెంకన్న, ఉపాధ్యక్షులు గూగులోతు మోహన్, కోశాధికారి సూర్యప్రకాష్, మరియు కమిటి సభ్యులు, ఆర్ కె తండా సర్పంచ్ గూగులోతు వీరన్న – రేణుక, టి కె తండా ఉపసర్పంచ్ తేజవత్ రవి – లత, తేజవత్ శ్రీనివాస్ ఇతర తండ సర్పంచ్ లు మరియు అతిథులు నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్, మారం రాము, అంబాల గోపాల్, కొమ్ము రమేష్, వార్డ్ మెంబర్ లు మరియు జె అనిల్ నాయక్, బాలు, సురేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# బంజారాల జాతి ముద్దుబిడ్డ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న అల్లదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి



మేకార్తి దినపత్రిక
ఆందోల్ నియోజకవర్గంలోని అల్లాదుర్గ్ మండలంలోని ఐ బి తండా గొల్ల కుంట తండా లలో బంజారాల జాతి ముద్దుబిడ్డ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి మాట్లాడుతూ ఈరోజు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి 1739 ఫిబ్రవరి 15న కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలోని సుర్గొండన్‌కొప్పలో జన్మించారు. ఆయనను బంజారా సమాజానికి సామాజిక సంస్కర్త మరియు ఆధ్యాత్మిక గురువుగా పరిగణిస్తారు. దేశవ్యాప్తంగా దాదాపు 10 నుండి 12 కోట్ల బంజారా సమాజ జనాభా ఉందని నమ్ముతారు అదేవిధంగా ఎవరైతే బంజారా జాతి ఊరికి చివరలో తండాలలో బతుకుతున్నారో వారిని వెలుగులో తేవడానికి ఎన్నో త్యాగాలు చేశారు సంతు సేవాలాల్ మహారాజు గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావు,గొల్ల కుంట తండా సర్పంచ్ మాన్యా నాయక్ ,×దీ తండా మాజీ సర్పంచ్ రంజిత్ ,మాజీ సర్పంచు శివారామ్సోషల్ మిడియా కోఆర్డినేటర్ జైపాల్,పలు తాండల నాయకులు శంకర్ నాయక్, జైపాల్ నాయక్, గోపాల్ నాయక్, రాములు నాయక్, రాజు నాయక్, శీను నాయక్, రమేష్ నాయక్, వెంకట్ నాయక్,పెద్దలు యువ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

